ధర్మపథం



మిణుగురు పురుగు ఉన్న కాస్త వెలుతురును లోకానికి పంచాలని చూస్తుంది. కాబట్టి మనలో ఏ కొద్ది విజ్ఞానం ఉన్నా, అది ఇతరులకు పంచినప్పుడే ప్రయోజనం, సార్థకత.

www.raashtra.com

రాష్ట్ర

Nation First

తెలుగు డిజిటల్ డైలీ

తేషామేవానుకంపార్థమహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥



భక్తులను అనుగ్రహించడం కోసమే నేను వాళ్ళ హృదయాలలో వుండి, అజ్ఞానం వల్ల కలిగిన అంధకారాన్ని, ప్రకాశిస్తున్న జ్ఞానమనే దీపంతో రూపుమాపుతాను.

జీవనవేదం


# బీజేపీ గెలిస్తే.. వినాశనమే!

## తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసింది

- విభజన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు
- బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు ఎత్తివేయడం ఖాయం
- కారు షెడ్డుకు వెళ్లడంతోనే కేసీఆర్ బస్సు ఎక్కారు
- బీఆర్ఎస్, బీజేపీది చీకటి బంధం
- జనజాతర సభలో సీఎం రేవంత్ నిప్పులు

**జమ్మికుంట, రాష్ట్ర:**

పార్లమెంట్ లో విజయాన్ని అందించి.. ఆ క్రెడిట్ కూడా తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తున్న రేవంత్.. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలో జమ్మికుంటలో జనజాతర పేరిట కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు హాజరైన సీఎం రేవంత్.. బీజేపీ, బీఆర్ఎస్ పై




- కొనసాగింపు 3లో..

# ఆర్ఆర్ ట్యాక్స్ @ తెలంగాణ

## అవినీతి కాంగ్రెస్‌కు ఓటేస్తే నాశనమే

- తెలంగాణలో విచ్చలవిడిగా డబ్బుల వసూళ్లు
- వ్యాపారులను బెదిరించి తీసుకున్న సొమ్మంతా ఢిల్లీకి చేరుతోంది
- పాత రోజుల్ని మళ్లీ తీసుకు రావాలనేదే కాంగ్రెస్ ప్లాన్
- అవినీతి కావాలనుకుంటే కాంగ్రెస్కు.. వద్దనుకుంటే బీజేపీకి ఓటెయ్యండి
- ముస్లిం రిజర్వేషన్లను ఏమాత్రం కొనసాగించం
- అల్లాదుర్గం విజయ సంకల్ప సభలో ప్రధాని మోడీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పై నిప్పులు





**సంగారెడ్డి, రాష్ట్ర:**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పై విపరీతంగా విమర్శలు గుప్పిస్తున్న ప్రధాని మోడీ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని సైతం వదలడం లేదు. తాజాగా ఆయన ఓటుకు నోటు కేసుపై కీలక వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా

- కొనసాగింపు 3లో..



# టీమిండియా స్క్వాడ్

## జూన్ 1 నుంచి టీ-20 వరల్డ్ కప్

- జట్టును ప్రకటించిన బీసీసీఐ
- కెప్టెన్‌గా రోహిత్, వైస్ కెప్టెన్‌గా పాండ్యా
- రిషబ్, శాంసన్‌కు చోటు
- జూన్ 5న ఐర్లాండ్ తో టీమిండియా తొలి మ్యాచ్

జూన్‌లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కు భారత జట్టును ప్రకటించింది బీసీసీఐ. టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు జట్టు పగ్గాలు అప్పగించింది. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను వైస్ కెప్టెన్‌గా నియమించింది.

4లో

# చేతకాని హస్తం

## బీజేపీకి వరంగా మారిన కాంగ్రెస్

- ఆపార్టీ బలహీన సిద్ధాంతాల వల్లే బీజేపీ బలపడింది
- బీఆర్ఎస్ ఇంట్రెస్టింగ్ ట్వీట్




**హైదరాబాద్, రాష్ట్ర:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రత్యర్థి పార్టీలపై నేతలు విరుచుకుపడటం కనిపిస్తోంది. నేరుగా మాటల దాడితో పాటు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఎప్పటికప్పుడు పార్టీల విధానాలపై కౌంటర్లు వేస్తున్నారు. బీఆర్ఎస్ ట్విట్టర్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఫైర్ అయింది. అధికారంలోకి వచ్చిన 7 రాష్ట్రాల్లో తమ ప్రభుత్వాన్ని బీజేపీ నుంచి కాపాడుకోలేక పోయిందని ఎద్దేవ

- కొనసాగింపు 3లో..

# చిల్లర రాజకీయం

- బీజేపీ అంటే కాంగ్రెస్‌కు భయం పట్టుకుంది
- ఎన్నికల్లో పోరాడే సత్తా లేక ఫేక్ వీడియోలు చేస్తోంది
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది
- కాంగ్రెస్ పై బండి సంజయ్ ఫైర్



**వేములవాడ, రాష్ట్ర:**

పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో ఫేక్ వీడియోల వ్యాప్తిపై కరీంనగర్ ఎంపీ అభ్యర్థి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నీచమైన రాజకీయాలను చూసి దేశ ప్రజలు సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మంగళవారం బండి సంజయ్ వేములవాడలో మీడియాతో మాట్లాడారు. మే 8న కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని

- కొనసాగింపు 3లో..

# వియ్యంకుడి 'విక్టరీ' కోసం!

## ఎన్నికల ప్రచారంలోకి మరో స్టార్ హీరో

- వియ్యంకుడు రఘురాంరెడ్డి కోసం రంగంలోకి విక్టరీ వెంకటేశ్
- ఈనెల 7న ఖమ్మంలో ఎన్నికల ప్రచారం



**ఖమ్మం, రాష్ట్ర:**

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి విక్టరీ వెంకటేశ్ సిద్ధం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకోసం రంగంలోకి దిగుతున్నారు. ఈనెల 7న ఖమ్మంలో ప్రచారం చేసేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినట్లు పార్టీ వర్గాల సమాచారం. వెంకటేష్ కుమార్తె అశ్రితను, రఘురాంరెడ్డి పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డికి వివాహం జరిగింది. దీంతో

- కొనసాగింపు 3లో..

# రేవంత్.. జాగ్రత్త

## సీఎంపై కక్షగట్టిన రాహుల్



**నిజామాబాద్, రాష్ట్ర:**

ప్రస్తుతం రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల గాలి వీస్తోంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సాధారణంగా ఎన్నికల లో విమర్శలు, ఆరోపణలు కామన్. కానీ, తాజా ఎన్నికలలో అప్డేట్ అయిన నాయకులు ప్రత్యర్థి పార్టీల మీద ఒక రేంజ్‌లో విరుచుకు పడటం కనిపిస్తోంది. తెలంగాణలో ముక్కోణపు పోటీ లేకున్నా.. మూడు పార్టీల నేతల మధ్య నిప్పుల వర్షం కురుస్తుందా అనేలా పోరు సాగుతోంది.

- కొనసాగింపు 3లో..

# మళ్లీ ఎన్ కౌంటర్

## తొమ్మిది మంది మావోయిస్టుల మృతి

**నారాయణపూర్, రాష్ట్ర:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఛత్తీస్ గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోంది. ఈ క్రమంలో మంగళవారం మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో తొమ్మిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నారాయణపూర్ జిల్లాలోని అబుజ్ మడ్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

- కొనసాగింపు 3లో..



# కూటమి మేనిఫెస్టో

## ప్రజలపై వరాల జల్లు



**అమరావతి, రాష్ట్ర:**

2024 పార్లమెంట్,ఏపీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సంయుక్తంగా మేనిఫెస్టోను విడుదల చేసింది.మంగళవారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్, బీజేపీ కీలక నేతలు కలిసి ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మేనిఫెస్టోలోని కీలక అంశాలను మీడియాకు వివరించారు. అయితే, కూటమి మేనిఫెస్టోలో రైతులు, మహిళలకు పెద్దపీట వేశారు.

- కొనసాగింపు 3లో..

# పాతబస్తీ మే సవాల్




**హైదరాబాద్ స్థానంలో పట్టు కోసం బీజేపీ ప్రయత్నాలు**
**ఎంఐఎంను తొక్కేందుకు వ్యూహాలు**
**నేతల మధ్య పీక్ స్టేజ్ కి మాటల యుద్ధం**
**ఎవరూ తగ్గకపోవడంతో ఆసక్తికర రాజకీయం**

**హైదరాబాద్, రాష్ట్ర:**

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ బరిలో ఉన్న నేతల మధ్య పోటీ తీవ్రంగా నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఎక్కడా తగ్గని వారు.. ఊహకందని విధంగా విమర్శించుకోవడం ఎక్కువగా కనిపిస్తోంది. పాతబస్తీలో పాతుకుపోయిన ఎంఐఎంని ఢీ కొట్టడానికి బీజేపీ అస్త్రశస్త్రాలు ప్రయోగిస్తోంది. ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, సమస్యలు రాజ్యమేలుతున్నాయనే ఆరోపణలు గుప్పిస్తోంది. ఎన్నికలలో ఇవన్నీ సాధారణమైనప్పటికీ అభివృద్ధి విషయమై ఏ పార్టీ అభ్యర్థి కూడా ప్రస్తుతం మాట్లాడడం లేదంటున్నారు. పాతబస్తీలో ఎంఐఎం పార్టీ సుమారు 40 సంవత్సరాలుగా ఏకచ్ఛత్రాదిపత్యంగా రాజ్యమేలుతోంది. అటువంటి పార్టీని ఓడించాలంటే ప్రత్యర్థి బలమైన ఆలోచనలతో ముందుకు వెళ్ళాలి. తాము గెలిస్తే ఏం చేస్తాం.. అభివృద్ధికి తీసుకోబోయే ప్రణాళికలు ఏమిటనేది ప్రజలలోకి తీసుకువెళ్లాలి. కానీ, ప్రస్తుతం అభివృద్ధి విషయాన్ని దూరం పెట్టి ఆరోపణలు చేసుకోవడం కనిపిస్తోంది. ఎంఐఎంకు మీది బీటీం అని ఓ పార్టీ నేత అంటే.. కాదు మీదే బీటీం అంటూ మరో నేత ఇలా ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల.. ప్రజల కంటే ముందు లీడర్లు మారాలనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

ఇదిలా ఉండగా.. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గోషామహల్ నియో జకవర్గం బీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఎంఐఎం అధినేతను వేడుకొన్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఇవన్నీ మరచిపోయి పార్లమెంట్ ఎన్నికలలో ఎంఐఎంపై విరుచుకుపడటం చర్చనీయాంశంగా మారింది. అలాగే, ఓ టీవీ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ అసదుద్దీన్‌ను బంగాళాఖాతంలో విసిరేయాలని విమర్శించారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి మాధవీలతను సైతం ఆయన వదలలేదు. కోవిడ్ సమయంలో విరించి హాస్పిటల్‌లో రోగుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేసి ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆరోపణలు గుప్పించారు. ఇక మాధవీలత సైతం ఏం తక్కువ కాదు అన్నట్లుగా ఎంఐఎం, బీఆర్ఎస్‌లపై ఘాటైన విమర్శలు చేయడం కనిపిస్తోంది. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థిని పరిగణనలోకి తీసుకోకపోవడం, ఆ పార్టీ ప్రస్థావనే విమర్శలలో కనబడకపోవడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.దీన్ని బట్టి చూస్తే.. మూడు పార్టీల మధ్య రాజకీయ వైరం కొనసాగుతున్నట్లుగా భావిస్తున్నారు. అయితే, గెలిచాక చేసే పనుల గురించి వెల్లడించకుండా.. వ్యక్తిగతంగా దూషణలకు దిగడం జనానికి విసుగు తెప్పిస్తుందని అంటున్నారు.

పూర్తి కథనం.. https://raashtra.com/

# కర్మభూమిలో.. ధర్మవీరులు

**'రాష్ట్ర' ఎక్స్ క్లూజివ్**

## వీరుల నేల.. సంతాల్



ఒకప్పుడు ఛోటా నాగ్ పూర్ పీఠభూమి, సంతాల్ పరగణాల్లో సంతాల్ ప్రజలు నివసించేవారు. వారు ప్రకృతితో మమేకమై స్థానికంగా లభించే సహజ సంపదను సమృద్ధిగా పొంది ఆనంద కరమైన జీవనాన్ని గడిపేవారు. వారి జీవితాల్లోకి అనుకోకుండా ఒకరోజు బ్రిటీష్ వాళ్లు ప్రవేశించారు. చిన్న మొత్తంలో రుణం అందించి పెద్ద మొత్తంలో డబ్బును వారినుంచి దోచేవారు. డబ్బు చెల్లించని స్థోమత లేని వారి నుంచి భూములు, పశు సంపదను దౌర్జన్యంగా లాక్కునేవారు. వడ్డీ వ్యాపారులు, బ్రిటీష్ లాయర్లు గిరిజనుల మీద పట్టు సాధించారు. పేదవారి భూమిని వేలం వేసి అదే భూమిలో వారిని పనివారిగా మార్చేవారు. జార్ఖండ్‌లోని బర్హైత్ సమీపంలోని బొగ్నాడిహ్‌లో ముర్ము కుటుంబంలో పెద్ద వాడైన 'సిడో' ఈ దౌర్జన్యాన్ని భరించలేక పోయాడు. సామూహిక తిరుగుబాటు ద్వారానే దోపిడీ వ్యవస్థకు స్వేచ్ఛ దొరుకుతుందని భావించాడు. తనకు దేవుడు ఉపదేశించాడని తన సోదరుల ద్వారా చుట్టుపక్కల గిరిజన తెగలకు ఆ సందేశం పంపించాడు. ఆ సందేశం దావాలనంగా వ్యాపించింది. ఓ రోజు పంచకటియా అనే ప్రదేశంలో సిడో ప్రసంగం ఇచ్చాడు. అదే టైంలో 'డిగ్గిహ్' పోలీసు అవుట్ పోస్ట్‌కు అధికారిగా ఉన్న బ్రిటీష్ పోలీసు ఆ గుంపును చెదరగొట్టేందుకు వారి వద్దకు వచ్చాడు. దీంతో సిడో ఒక్కసారిగా అతని తలను శిరచ్ఛేదం చేశాడు. ఆ ఘటన చూసిన వారంతా భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత వారంతా సిడోకు జై కొట్టారు. విల్లులు, బాణాలు, ఈటెలు, గొడ్డళ్లు చేతబట్టి గుంపులు గుంపులుగా భూస్వాములపై, వడ్డీ వ్యాపారులపై, చిరు వ్యాపారులపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నారు. ఈ బృందం కలకత్తాలోని బ్రిటిష్ ప్రధాన కార్యాలయానికి చేరుకోవాలనుకుంది. కానీ, బర్హైత్ నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహేశ్‌పూర్ దాటి వారు ముందుకు సాగలేకపోయారు. బ్రిటీష్ సైన్యం పక్కా ప్రణాళికతో గిరిజన గ్రూపులు, సిడోను బందీని చేశారు. అనంతరం వారిని ఉరితీశారు. దాదాపు 10వేల మందికి పైగా సంతాల్ ప్రజలు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు. సంతాల్ ప్రజల వీరోచిత ప్రాణత్యాగం గురించి తెలిశాక స్వాతంత్ర్యం కోసం ఇద్దరు సోదరీమణులు 'షాహిద్ వీరాంగనాస్ ఫూలో ముర్ము, ఝానో ముర్ము' కదనరంగంలోకి దూకారు. బ్రిటీష్ సైనికుల శత్రు శిబిరంలోకి చొరబడి చీకటి కమ్మేసినట్టు గొడ్డలితో ఏకంగా 21 మంది సైనికులను ఊచకోత

పూర్తి కథనం.. https://raashtra.com/

# ఊరట



**హైదరాబాద్, రాష్ట్ర:**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. అతన్ని రెండు వారాల పాటు అరెస్టు చేయొద్దని కోర్టు స్టే విధించడంతో పాటు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హిట్ అండ్ రన్ కేసుతో పాటు ప్రగతి భవన్ వద్ద కారు ప్రమాదం కేసులో రాహీల్ నిందితుడిగా ఉన్నాడు. కొన్నాళ్ల క్రితం ప్రగతి భవన్ వద్ద బారిగేట్లను రాహిల్ కారు ఢీకొట్టి బీభత్సం సృష్టించింది. ఆ తర్వాత అతన్ని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించగా.. వెంటనే అక్కడకు మాజీ ఎమ్మెల్యే షకీల్ చేరుకుని ఆ కేసులో వేరే వ్యక్తిని ఇరికించి తన కొడుకును విదేశాలకు పంపించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే షకీల్ కొడుకుపై లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. అయితే, దుబాయ్ నుంచి రాహిల్ హైదరాబాద్ వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు ఈనెల 8న అతన్ని ఎయిర్ పోర్టులోనే అదుపులోకి తీసుకుని పంజాగుట్ట స్టేషన్ కు తరలించారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా.. ఏప్రిల్ 22 వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

పూర్తి కథనం.. https://raashtra.com/

# అబద్ధాల కేసీఆర్



**ఖమ్మం, రాష్ట్ర:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఇందులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమల్లోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేశామన్నారు. రైతులపై కేసీఆర్ దొంగ ప్రేమ చూపిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి రైతులపై ప్రేమ ఉందని, తాము వచ్చిన అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వారికి ఇన్యూరెన్స్ కట్టించామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ విద్యార్థుల మెస్ బిల్లులు చెల్లించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందన్నారు. ఉద్యోగులకు మొదటి తేదీనే

పూర్తి కథనం.. https://raashtra.com/

# రుణమాఫీ.. మాదీ హామీ



**భువనగిరి, రాష్ట్ర:**

పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో స్పీడును పెంచింది. ఈ క్రమంలోనే భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చామల కిరణ్ విజయాన్ని కాంక్షిస్తూ చండూరులో ఏర్పాటు చేసి రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పంద్రాగస్టు లోపు రుణమాఫీ తప్పకుండా చేసి తీరుతామని భరోసా కల్పించారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామని మునుగోడు ఎమ్మెల్యే తెలిపారు. అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే హామీలు అమలు చేయడం లేదని కేసీఆర్ అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే బడుగు, బలహీన వర్గాల ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. సిరిసిల్లకు ధీటుగా మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ నిచ్చారు.చండూరులో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కులం, మతం పేరుతో ఓట్లు అడిగేవారితో ప్రజలు జాగ్రత్తగా

పూర్తి కథనం.. https://raashtra.com/

# బాలికలదే పైచేయి!

**పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల**
**91.31 శాతం మంది ఉత్తీర్ణత**
**జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు**



**హైదరాబాద్, రాష్ట్ర:**

తెలంగాణలో పదోతరగతి పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్రంలో 91.31శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఈ పరీక్షల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లోనూ బాలికల హవానే కొనసాగింది. పదో తరగతిలో బాలికలు 93.23శాతం, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలుర కంటే బాలికలు 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు.ఈ మేరకు బషీర్ బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం మంగళవారం పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు. అయితే, ఈసారి పాస్ పర్సెంటేజీ గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగింది. పదో తరగతి పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరగుతాయన్నారు. దీనికి సంబంధించిన టైం టేబుల్‌ను విద్యాశాఖ సెక్రెటరీ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. కాగా, ఫెయిల్ అయిన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని వెల్లడించారు. దీనికి తోడు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం 15 రోజుల్లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. రీ కౌంటింగ్‌కు రూ.500, రీ వెరిఫికేషన్‌కు రూ.1000 రుసుమును నిర్ణయించారు.

పూర్తి కథనం.. https://raashtra.com/

# అంగన్వాడీలకు శుభవార్త

**హైదారాబాద్, రాష్ట్ర:**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తోంది. అయితే, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున రచ్చ నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ హామీల వైఫల్యంపై ప్రధానంగా ఫోకస్ చేశారు. దీంతో రేవంత్ రెడ్డి సర్కార్ మరోసారి ఆరు గ్యారెంటీలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తాజాగా అంగన్వాడీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, సహాయకులకు పదవీ విరమణ వయసు 65ఏళ్లుగా నిర్ణయించింది. ఈ మేరకు సంబంధిత డిటేల్స్ పంపాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ ఆదేశించారు. సిబ్బంది పుట్టిన తేదీని స్కూల్ బొనఫైడ్ ధృవపత్రం లేదా ట్రాన్సర్ సర్టిఫికెట్(టీసీ) లేదా మార్క్ మెమో ప్రకారం గుర్తించాలని సూచించారు.ఇవేవి లేకుంటే వైద్య ధృవీకరణ పత్రం ఇవ్వాలని కోరింది. సంబంధిత వివరాలను ఏప్రిల్ 30 వరకు పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం ఆసరా ఫించన్లను కూడా మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. అంగన్వాడీ టీచర్లకు, సహాయకులకు రూ.50వేల చొప్పున ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది.



*తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తోంది. అయితే, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున రచ్చ నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ హామీల వైఫల్యంపై ప్రధానంగా ఫోకస్ చేశారు.*

పూర్తి కథనం.. https://raashtra.com/

# జగన్ వేస్ట్



**ఏలూరు, రాష్ట్ర:**
కొవ్వూరుగూడెం వారాహి యాత్రలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం కీలకమైన అంశం పోలవరం ప్రాజెక్టు అని, కూటమి అధికారంలోకి వస్తే పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. పోలవరం నిర్మాణ విషయం లో లక్ష 60 వేల మంది నిర్వాసితులను గుర్తించామని, జగన్ ప్రభుత్వంలో సుమారు 7వేల మందిని మాత్రమే పునరావాసాలకు తరలించారని చెప్పారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కోసం తరచూ వచ్చేవారని, జగన్ మాత్రం ప్రాజెక్టుకు ఎవరూ రాకుండా ఆంక్షలు విధించారని చెప్పారు. "ప్రధాని మోడీతో మాట్లాడుతాం, పోలవరం ఎందుకు కాదో చూస్తాం.. సాధిస్తాం.. పోలవరం 40వేల కోట్లతో ప్రారంభం అయింది. 50 శాతం నిర్మాణ పనులు టీడీపీ హయాంలో జరిగాయి. జగన్ కావాలనే ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు. పోలవరాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. నీటిపారుదల శాఖ మంత్రికి ప్రాజెక్టుపై అవగాహన లేదు. ఎప్పుడు పూర్తవుతుందో కూడా తెలియదు. పోలవరం నిర్వసితులు పుట్టకొకరు చెట్టుకొకరు అయ్యారు. వైసీపీ భవనాలకు రంగులకు వేసేందుకు వాటిని తొలగించేందుకు 100 కోట్ల దుబారా ఖర్చు చేసింది" అని ఆరోపించారు పవన్. మద్యపానంపై మిధున్ రెడ్డి, జగన్ 41వేల కోట్ల రూపాయలు, ఇసుక మీద 40 వేల కోట్లు సంపాదించారని అన్నారు. జగన్ పోలవరం, రాజధాని రెండు పూర్తి చేయరని విమర్శించారు. "ల్యాండ్ యాక్ట్ అనేది జగన్ ల్యాండ్ గబ్రింగ్ యాక్ట్. ప్రతి పాస్ పుస్తకం మీద జగన్ బొమ్మ కనిపిస్తుంది. జగన్ కుటుంబీకులకు పక్కవాడి ఆస్తులను దోచుకోవడం ఆనవాయితీ. మన ఆస్తులు ఆక్రమిస్తే కోర్టులకు వెళ్ళడానికి వీలు లేకుండా అధికారుల వద్దకు వెళ్లేలా చేసి మన ఆస్తుల మీద మనకే హక్కు లేకుండా చేస్తున్నారు. యువతకు మెగా డీఎస్సీ కోసం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదుల చేస్తాం. కాపు సంక్షేమం కోసం 15వేల కోట్లు ఏర్పాటు. ప్రజలు 70 శాతం గ్రామాల్లో మద్యపానం నిషేధం కోరితే ఖచ్చితంగా అమలు చేస్తాం. అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి బాధితులకు న్యాయం చేస్తాం. ఎంపీ అభ్యర్థి మహేష్ పునరావాసం కోసం కోటి రూపాయలు ఇస్తా అంటున్నారు. ధన్యవాదాలు. చెత్త ట్యాక్స్ ను అధికారంలోకి

**పూర్తి కథనం..** https://raashtra.com/

## చేతకాని హస్తం

**– మొదటిపేజీ కొనసాగింపు..**

చేసింది. గత పదేళ్లలో కాంగ్రెస్, బీజేపీని ఎదుర్కోవడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించింది. ఒకరకంగా బీజేపీ బలపడటానికి కాంగ్రెస్ కారణం అయ్యిందని పేర్కొంది. కాంగ్రెస్ బలహీనమైన సిద్ధాంతాల వల్ల ఆ పార్టీ పూర్తిగా వ్యతిరేకతను ఎదుర్కొనే దశకు చేరుకొందని విమర్శలు చేసింది. ఈ నేపథ్యంలో బీజేపీని నిలువరించే సత్తా కేవలం బలమైన ప్రాంతీయ శక్తులకు మాత్రమే ఉందని బీఆర్ఎస్ ట్వీట్ చేసింది. కాంగ్రెస్ చేతగాని తనం.. బీజేపీకి వరంగా మారిందని సెటైర్లు వేసింది. ఆ పార్టీ నుంచి తమ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్, టీఎంసీ, ఆమ్ ఆద్మీ వంటి పార్టీలపై బీజేపీకి బీ టీమ్ అని ముద్ర వేసిందని ట్వీట్ చేసింది. ఇదిలా ఉండగా పార్లమెంట్ ఎన్నికలకు సరిగ్గా రెండు వారాల గడువు ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ కనీసం తమ ఉనికి కాపాడుకోవాలనే ప్రయత్నంలో జోరుగా విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ నేతలు సైతం.. అందుకు ధీటుగా సమాధానాలు ఇవ్వడం

**పూర్తి కథనం..** https://raashtra.com/

## వియ్యంకుడి 'విక్టరీ' కోసం!

**– మొదటిపేజీ కొనసాగింపు..**

రఘురాంరెడ్డి పిలుపు మేరకు.. వియ్యంకుడి గెలుపు కోసం వెంకీ రంగంలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ కు ఈ హీరో ప్రచారం మరింత కలిసి వస్తుందని రఘురాం రెడ్డి వర్గీయులు భావిస్తున్నట్లు అనుకొంటున్నారు. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం రఘురాంరెడ్డికి వియ్యంకుడు అవుతారు. ఆయన కూడా గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. మరి వీరి ప్రచారం రఘురాంరెడ్డికి ఎంత వరకు కలిసి వస్తుందో అనే ఆసక్తి నెలకొంది. అలాగే ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో తీవ్ర పోటీ ఉండగా.. దాదాపు 20 రోజుల పాటు తీవ్ర తర్జనభర్జనల మధ్య అధిష్టానం ఎంపీ టికెట్ రఘురాంరెడ్డికి కేటాయించింది.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# నాయకుడు అంటే!



**టంగుటూరు, రాష్ట్ర:**

ఏపీలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరగనున్నాయి. మే 13వ తేదీన నాలుగో విడతలో భాగంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఈ క్రమంలోనే అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మధ్య డైలాగ్ వార్స్ నడుస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అధికార పార్టీ కసరత్తులు చేస్తుండగా.. ప్రతిపక్ష టీడీపీ కూడా అందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. ఏపీ ఎన్నికలపైనే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా చర్చ కూడా జరుగుతోంది. ఎందుకంటే గతంలో 2014 లో టీడీపీతో పొత్తు పెట్టుకున్న బీజేపీ, జనసేన పార్టీలు మరోసారి ఇప్పుడు ఆ పార్టీతో జట్టుకట్టాయి. ఇక కూటమి వలన అధికార పార్టీకే మేలు జరుగుతుందని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. అయితే, ఏపీలో ఎలాగైనా రెండోసారి అధికారం చేపట్టాలనే కసితో సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం కొండేపి నియోజకవర్గం టంగుటూరులో ఏర్పాటు చేసిన ప్రచార భేరీలో సీఎం జగన్ ప్రసంగించారు. వైసీపీ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయని, కూటమి వస్తే ఉన్న పథకాలు పోతాయని చెప్పారు. ఇక రాజకీయాల్లో నాయకుడు అంటే ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అసలైన నాయకుడు ఎవరో ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. ఎవరి రికార్డు ఏంటో.. ఎవరి రిపోర్టు ఏంటో చూద్దామా? అని జగన్ అన్నారు. ఎవరిది బోగస్, ఎవరిది ప్రోగ్రెస్ అనేది తేలుద్దామా? అని సవాల్ విసిరారు. తమ హయాంలో 2.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, సంక్షేమ పథకాలు కావాలనుకునే వారు వైసీపీకి ఓటేయాలని తెలిపారు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# ఆర్ఆర్ ట్యాక్స్ @ తెలంగాణ



**– మొదటిపేజీ కొనసాగింపు..**

మారింది. కాళేశ్వరం పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద స్కామ్ చేసిందని ఆరోపించారు మోడీ. ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణకు వచ్చిన మోడీ.. సంగారెడ్డి జిల్లాలోని అల్లాదుర్గం వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కీలక ఆరోపణలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఓటుకు నోటు కేసును గత ప్రభుత్వం తొక్కి పెట్టిందని.. ప్రస్తుతం కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ కి సహాయంగా కాళేశ్వరం స్కామ్‌ను తొక్కి పెడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న విషయం ఇక్కడే అర్థం అవుతోందని పేర్కొన్నారు. అవినీతిలో ఈ పార్టీలు భాగస్వాములే అన్నారు ప్రధాని. లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నేతలతో పాటు.. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్ష నేతలున్నారని ఆరోపించిన మోడీ.. ఎన్నో అబద్ధాలు ఆడి అధికారం చేజిక్కించుకొందని ధ్వజమెత్తారు. పదేళ్ల ఎన్డీఏ చేసిన అభివృద్ధిని మీరంతా చూశారని ప్రజలను ఉద్దేశించి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ మళ్లీ పాత రోజుల్ని తీసుకురావాలని కుట్ర చేస్తోన్నట్లు ఆరోపించారు. ఈ పార్టీ చేతిలో దేశం అవినీతిమయైందని విమర్శలు గుప్పించారు. ఒకవైపు ప్రపంచం పురోగమిస్తుంటే.. దేశాన్ని అవినీతి ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్ ను నమ్మొద్దని సూచించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో వ్యాపారులను బెదిరించి తీసుకుంటున్న సొమ్మను ఢిల్లీకి పంపుతారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల వేళ ఓటుకు నోటు కేసుపై మోడీ మాట్లాడటం హాట్

**పూర్తి కథనం..** https://raashtra.com/

# చిల్లర రాజకీయం

**– మొదటిపేజీ కొనసాగింపు..**

వేములవాడలో జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ ద్వారా భార్యభర్తల మాటలు వింటే.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనే సత్తా లేక కాంగ్రెస్ ఇటువంటి చిల్లర రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీజేపీ అంటే కాంగ్రెస్ పార్టీకి భయం అని అందుకే ప్రజల్లోకి తప్పుడు సమాచారం పంపించే ప్రయత్నం చేస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీ ఈసారి అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకోబోతున్నదని పేర్కొన్నారు. పలు సర్వేలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేయడంతో కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుని అందుకే ఫేక్ వీడియాలు క్రియేట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నదన్నారు. రిజర్వేషన్లను కల్పించిన అంబేద్కర్‌ను



ఓడించిందే కాంగ్రెస్ పార్టీ అని.. ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను ఎత్తేస్తారని రేవంత్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను బండి సంజయ్ ఖండించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని, దీని నుంచి ప్రజలను మభ్యపెట్టేందుకే బీజేపీ మీద బురద చల్లుతున్నారని బండి ఫైర్ అయ్యారు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# బీజేపీ గెలిస్తే.. వినాశనమే!

**– మొదటిపేజీ కొనసాగింపు..**

సెటైర్లు వేశారు. తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు అని ఎద్దేవ చేశారు. పదేళ్ల పాలనలో ప్రధాని మోడీ తెలంగాణకు ఇచ్చిందేమి లేదని విమర్శించిన సీఎం.. బీజేపీ కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉండి కర్నాటకకు ఖాళీ చెంబు, ఏపీకి ఉత్త మట్టి, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని వ్యంగ్యాస్త్రాలు వదిలారు. రాజకీయ అవసరాల కోసం రాముడిని కూడా వదిలిపెట్టలేదని మండిపడ్డారు. మాయ మాటలతో బీజేపీ వంచిస్తోందని ఆరోపణలు గుప్పించారు. దేశంలో బీజేపీ దేవుడి పేరుతో ఓట్లు అడుక్కునే దిక్కుమాలిన స్థితికి వచ్చిందని విమర్శించిన రేవంత్ రెడ్డి.. మొన్న జరిగిన సెమీ ఫైనల్ అసెంబ్లీ ఎలక్షన్స్ లో.. సెమీస్‌లో కేసీఆర్‌ను చిత్తుచిత్తుగా ఓడించామని.. ఫైనల్‌లో ప్రధాని మోడీని సైతం ఓడించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని అన్నారు. అదేవిధంగా కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐదేళ్లలో కేంద్రం నుంచి రాష్ట్రానికి తెచ్చిందేంటని ధ్వజమెత్తారు. మరోవైపు పార్లమెంట్‌లో ప్రధాని మోడీ తెలంగాణను అవమానించారని తెలిపిన రేవంత్.. బండి సంజయ్ ఆ సమయంలో సభలోనే ఉన్నారని.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే చూస్తూ కూర్చున్నారు తప్ప ఏమి అనలేదని మండిపడ్డారు. కానీ ఇక్కడ వచ్చి ప్రసంగాలు ఇవ్వమంటే.. ఉన్నవి లేనివి కలిపించి విమర్శించడం అలవాటు చేసుకొన్నారని దుయ్యబట్టారు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

## మళ్లీ ఎన్ కౌంటర్



**– మొదటిపేజీ కొనసాగింపు..**

చోటుచేసుకోగా.. మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అయితే, మావోయిస్టుల సంచారం గురించి ముందుగానే విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సరిగ్గా అదే సమయంలో మావోయిస్టులు పోలీసుల మీదకు కాల్పులు జరపడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. కాల్పులు జరిపిన ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా తొమ్మిది మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇదిలాఉండగా, సార్వత్రిక ఎన్నికలు ప్రారంభానికి ముందు నుంచే మావోయిస్టుల ఏరివేతను కొనసాగిస్తోంది భద్రతా దళం. నక్సల్స్ అంతమే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ లోని బీజేపీ సర్కార్, కేంద్రంలోని మోడీ సర్కార్ పనిచేస్తుందని,

**పూర్తి కథనం..** https://raashtra.com/

## కూటమి మేనిఫెస్టో

**– మొదటిపేజీ కొనసాగింపు..**

గతంలో జరిగిన పొరపాట్లను ఈసారి రిపీట్ కావొద్దనే ఉద్దేశంతో ఉమ్మడిగా మేనిఫెస్టోను అమలు చేయడమే కాకుండా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూటమి కీలక నేతలు నిర్ణయించారు. కూటమి మేనిఫెస్టోలోని కీలక అంశాలను ఒక్కసారి పరిశీలిస్తే.. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.20వేలు అందివ్వనున్నారు. ఇక ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి ఏటా రూ.15వేలు అందజేత, దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి కింద 18-59 ఏళ్ల ఆడవారికి రూ.1500 సాయం, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, బీసీ సబ్ ప్లాన్ కింద రూ.1.50 లక్షల కోట్ల ఖర్చు, ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్, సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల సాయం, చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, పాడి పరిశ్రమకు ప్రత్యేక రుణాలు, దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల జీతం, గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్లు ప్రకటించారు. అయితే, ఈ మేనిఫెస్టో కేవలం టీడీపీ-జనసేన పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని, జాతీయ పార్టీ అయిన బీజేపీకి మరో మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు చంద్రబాబు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

## రేవంత్.. జాగ్రత్త

**– మొదటిపేజీ కొనసాగింపు..**

ఎవరు ఎవరిని ఎప్పుడు.. ఏ స్థాయిలో విమర్శిస్తారో అనే ఆసక్తికర వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో నిజామాబాద్, బీజేపీ ఎంపీ అర్వింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలా ఆయన మాట్లాడేటిది అని మండిపడ్డారు. ఇకనైనా తాను ఒక రాష్ట్రానికి సీఎం అని గమనించుకొని హుందాగా వ్యవహరించాలని సూచించారు. హోంమంత్రి వీడియోలు మార్ఫ్ చేస్తే ఊరుకుంటారా అని అర్వింద్ ప్రశ్నించారు. అమిత్ షా ఫేక్ వీడియో కేసులో నోటీసులు రాగానే రేవంత్ రెడ్డి మాయం అయ్యారని ఎద్దేవ చేశారు. గతంలో మోడీని బడే భాయ్ అన్నందుకు రాహుల్ గాంధీ, రేవంత్‌పై కక్ష కట్టారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారే కక్ష కట్టారని వెల్లడించిన ఎంపీ.. సీఎంని జైలుకు పంపాలని ఆయన చుట్టుపక్కన ఉన్న వాళ్లే చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నిజ స్వరూపం బయట పడుతుందని అర్వింద్ జోస్యం చెప్పారు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# లేఖాస్త్రం



**ఢిల్లీ, రాష్ట్ర:** లిక్కర్ స్కామ్ లో అరెస్టై.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు మండోలి జైలు నుంచి సుకేశ్ చంద్రశేఖర్ మరో లేఖ రాశాడు. ఇప్పటికే పలు లేఖలు విడుదల చేసిన అతను.. ఈ సారి కాస్త డిఫరెంట్ గా రైమ్స్ అల్లాడు. కేజ్రీవాల్ ఆరోగ్యం, డ్రామాపై తనదైన శైలిలో స్పందించాడు. కొద్దిరోజులుగా మీ డ్రామా, ఆస్కార్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్ లను చూసి తట్టుకోలేకపోతున్నా అని పేర్కొన్నాడు. మీతో పాటుగా అవినీతి సహచరులు, జైలు అధికారులు, కుటుంబ సభ్యులు కలిసి నటించడం చూస్తుంటే.. చిన్నప్పుడు ప్లే స్కూల్లో నేర్చుకొన్న రైమ్స్ గుర్తొస్తున్నాయని తెలిపాడు. “కేజ్రీవాల్ కేజ్రీవాల్ యస్ పప్పా.. షుగర్ తింటున్నావా? నో పప్పా.. అబద్ధాలు చెబుతున్నావా? నో పప్పా.. ప్రజలను మోసం చేస్తున్నావా? నో పప్పా.. డైట్ చార్ట్ బహిర్గతం..హా, హా, హా” అని సుఖేష్ లేఖలో విమర్శించాడు. తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ ఎంజాయ్ చేస్తూనే.. సానుభూతి కోసం డ్రామా ఆడుతున్నారని విమర్శించిన సుఖేశ్.. మెడికల్ బెయిల్ పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించాడు. కేజ్రీవాల్ ఎవరిని మోసం చేస్తున్నాడో ప్రజలు గమనిస్తూ ఉంటారని, వాళు అంత తేలికగా మోసపోరని పేర్కొన్నాడు. లిక్కర్ కేసులోనే కాకుండా.. ఇంకా అనేక కేసుల్లో ఆయన నిందితుడిగా ఉన్నారన్నాడు. త్వరలోనే శిక్ష పడుతుందని తెలిపాడు సుకేశ్ చంద్రశేఖర్.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# మేం వ్యతిరేకం



**లక్నో, రాష్ట్ర:** అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్. కాంగ్రెస్ పార్టీ ప్రజలను అణిచివేస్తూ ఎమర్జన్సీ చీకటి రోజులను దేశంపై రుద్దిన విషయం మరువరాదని గుర్తు చేశారు. యూపీఏ హయాంలో కాంగ్రెస్ చేసిన పాపాలను ప్రజలు ఇంకా మరువలేదని చెప్పారు. ఆ సమయంలో యూపీఏ ప్రభుత్వంలో ఎస్పీ, బీఎస్పీలు భాగస్వామ్య పక్షాలుగా కాంగ్రెస్ పాపాల్లో పాలుపంచుకున్నాయని వివరించారు. ఓబీసీల కోటా 27 శాతంలో కోత విధించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అందులో 6 శాతం బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగా ఓ వర్గానికి కట్టబెట్టిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన రిజర్వేషన్‌లో సచార్ కమిటీ సాకుతో కొన్ని ముస్లిం కులాలకు సదరు కోటాలో వాటా కల్పిస్తూ వారిని ఆ కేటగిరీలో చేర్చిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మతప్రాతిపదికన రిజర్వేషన్లతో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ కోత విధించిందని అన్నారు. ఏ రూపంలోనైనా మత ప్రాతిపదికన రిజర్వేషన్లను కాషాయ పార్టీ

**పూర్తి కథనం..** https://raashtra.com/

# సునామీ వార్నింగ్



**జకార్తా, రాష్ట్ర:** దేశాన్ని వరుసగా ప్రకృతి విపత్తులు హడలెత్తిస్తున్నాయి. ఇండోనేషియాలో అగ్నిపర్వతం మరోసారి విస్ఫోటనం చెందడం ఆందోళనకు గురిచేస్తోంది. మంగళవారం రిమోట్ మౌంట్ రువాంగ్ అగ్నిపర్వతం రెండు సార్లుకు పైగా పేలిందని ఒక ప్రకటనలో పేర్కొన్న అధికారులు హైరిస్క్ హెచ్చరికలను జారీ చేశారు. మరోవైపు సముద్రంలోకి లావా అధికంగా జారిపోతుండటం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉందని భావించిన నేపథ్యంలో వేలాది మంది ప్రజలను అక్కడి నుంచి అధికారులు ఖాళీ చేయించారు. అగ్నిపర్వతం నుంచి ఐదు కిలోమీటర్ల అంటే సుమారు 3.1 మైళ్ళు కంటే ఎక్కువ బూడిదతో కమ్మేసిందని తెలిపిన వారు.. అధిక స్థాయిలో లావా బయటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రక్షణ చర్యల్లో వేగం పెంచి.. స్థానికంగా ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సునామీ హెచ్చరిక కారణంగా పొరుగున ఉన్న తగులాండాంగ్ ద్వీపం నుంచి ఉత్తరాన ఉన్న సియావు ద్వీపానికి వేలాది మందిని తరలించడంలో సహాయ పడటానికి ఒక రెస్క్యూ షిప్, యుద్ధ నౌకను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం స్థానిక విపత్తు ఉపశమన సంస్థ, మిలిటరీ, పోలీసులు నివాసితులను ఖాళీ చేయిస్తున్నారు. మరోవైపు అగ్నిపర్వతం నుంచి వచ్చే వేడి మేఘాలు, లావా విపరీతంగా ఉండటంతో ప్రజలను రువాంగ్ చుట్టూ ఏడు కిలోమీటర్ల అవతల ఉండాల్సిందిగా అధికారులు హెచ్చరించారు. ఇటీవలే ఇండోనేషియాలో ఆరు సార్లకు పైగా అగ్నిపర్వత పేలుళ్లు సంభవించాయి. వరుస ఘటనలు అక్కడ నివసించే ప్రజలకు తీవ్రమైన ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# రాహుల్ పనే!






**ఢిల్లీ, రాష్ట్ర:**

ఫేక్ వీడియాలతో బీజేపీపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫైర్ అయ్యారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల విషయంలో హస్తం పార్టీ కావాలని తమ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి కూడా తప్పుడు కథనాలు, ఆరోపణలు చేయిస్తోందని అమిత్ షా సీరియస్ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తప్పదని, ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. గెలిచే పరిస్థితి లేనందునే బీజేపీపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ కంచు కోట అయిన రాయ్ బరేలీ, అమేథీలో కూడా అభ్యర్థుల ఆలస్యం అందుకే అవుతోందని అమిత్ షా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అమథీ నుంచి పోటీ చేసే ధైర్యం రాహుల్ గాంధీకి లేదని ఎద్దేవ చేశారు. అందుకే వయనాడ్‌కు పారిపోయారన్నారు. రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం వెనుక ఉన్నది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అని కేంద్ర హోంమంత్రి నొక్కి చెప్పారు. ఆయన ఆదేశానుసారమే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్నన్ని రోజులు రిజర్వేషన్లను పరిరక్షిస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో బీజేపీకి బలం పెరిగిందని చెప్పారు. ఈసారి సీట్లు కూడా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తొలి రెండు విడతల్లో బీజేపీ 100 సీట్లు గెలుస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే మోడీ 3.0 ప్రభుత్వం ఏర్పాటవుతుందన్నారు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# భారత్ భేష్



**ఇస్లామాబాద్, రాష్ట్ర:**

భారత్ అభివృద్ధి గురించి దాయాది పాకిస్తాన్ పార్లమెంటులో చర్చ జరిగింది. ఇంతకాలం పొరుగున ఉన్న పాక్.. మనదేశంలోనికి ఉగ్రవాదులను ఎగదోసేది. ఈ మధ్యకాలంలో సరిహద్దుల గుండా పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు డ్రోన్ల ద్వారా భారత భూభాగంలోకి వస్తున్నాయి. వీటిని అరికట్టడానికి భారత భద్రతా బలగాలు ఎంతో శ్రమిస్తున్నాయి. ఎప్పుడైతే జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370, అధికరణ 35(ఏ) రద్దు జరిగిందో, ఆ తర్వాత ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతోంది. టూరిజం పరంగా అక్కడ ఎక్కువగా మౌలిక సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఇక ఆర్థిక, రక్షణ, జనాభా పరంగాను భారత్ ఎంతో గణనీయమైన వృద్ధిని సాధించింది. ఈ క్రమంలోనే పాక్, చైనాతో కలిసి ఇండియాను దెబ్బ తీయాలని ఎంత ప్రయత్నించినా అవేమి సక్సెస్ కాలేదు. ఫలితంగా పాకిస్తాన్ దారుణమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఆ దేశం దారుణమైన అప్పుల్లో కూరుకుపోయింది. పాకిస్తాన్ అలా కావడానికి ఆ దేశ నాయకులే కారణమని స్వయంగా పాక్ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదివరకు పాక్‌ను పాలించిన నేతలంతా

**పూర్తి కథనం..** https://raashtra.com/

# బీజేపీ తరం కాదు!



**ఢిల్లీ, రాష్ట్ర:**

బాబా సాహెబ్ అంబేద్కర్ తో పాటు బ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారు చేశారని గుర్తుచేశారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు, కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడి తీరుతామని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపడితే బీజేపీ దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందనే విమర్శల నేపథ్యంలో రాహుల్ ఇలా రియాక్ట్ అయ్యారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని,ఈ ప్రపంచంలో ఏ శక్తీ దాన్ని మార్చ లేదని అన్నారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం కలలు కంటున్నారని వ్యాఖ్యానించారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, దాన్ని రద్దు చేస్తామని అమిత్ షా సహా బీజేపీ అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం దేశంలోని పేద ప్రజల ఆత్మని రాహుల్ పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.

**పూర్తి కథనం..** https://raashtra.com/

# టీమిండియా స్క్వాడ్




- జూన్ 1 నుంచి టీ-20 వరల్డ్ కప్
- జట్టును ప్రకటించిన బీసీసీఐ
- కెప్టెన్‌గా రోహిత్, వైస్ కెప్టెన్‌గా పాండ్యా
- రిషబ్, శాంసన్‌కు చోటు
- జూన్ 5న ఐర్లాండ్ తో టీమిండియా తొలి మ్యాచ్




**ముంబై, రాష్ట్ర:**

జూన్‌లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కు భారత జట్టును ప్రకటించింది బీసీసీఐ. టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు జట్టు పగ్గాలు అప్పగించింది. ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యాను వైస్ కెప్టెన్‌గా నియమించింది. విరాట్ కోహ్లీ, జైశ్వాల్, సూర్యకుమార్ యాదవ్, పంత్, దూబే, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, చాహల్, హర్షదీప్ సింగ్, బుమ్రా, సిరాజ్‌కు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కింది. మరోవైపు ఐసీసీ జట్లు అనౌన్స్ మెంట్‌కు విధించిన గడువు ఇవాళ్టితో ముగియనుంది. దీంతో బీసీసీఐ వరల్డ్ కప్ స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా స్టాండ్ బై ప్లేయర్లుగా గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్‌ల సెలెక్ట్ అయ్యారు. టీమిండియా వరల్డ్ కప్‌లో ఇద్దరు స్టార్ ప్లేయర్లకు చోటు దక్కకపోవడం ప్రస్తుతం హాట్ టాపిక్ అయ్యింది. టీమిండియా స్టార్ ప్లేయర్ కేఎల్ రాహుల్, స్టార్ సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి బీసీసీఐ షాక్ ఇచ్చింది. ఈ ఇద్దరినీ పక్కనపెట్టింది. ఐపీఎల్‌లో లక్నో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కేఎల్ రాహుల్‌తో పాటు భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న మహ్మద్ షమీకి టీ-20 వరల్డ్ జట్టులో చోటు దక్కకపోవడంతో అభిమానులు నిరాశకు గురవుతున్నారు. తమ అసంతృప్తి వ్యక్తం చేయడం కనిపిస్తోంది. ఇదిలా ఉండగా కారు ప్రమాదంలో గాయపడిన రిషబ్ పంత్ దాదాపు ఏడాదన్నర పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయ్యాడు. తిరిగి ఈ మెగా టోర్నీ ద్వారా భారత జెర్సీ ధరించనున్నాడు. జూన్ 1 నుంచి జూన్ 29 వరకు టీ-20 వరల్డ్ కప్ జరగనుంది. మొత్తం 20 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. జూన్ 5న భారత జట్టు తొలి మ్యాచులో ఐర్లాండ్‌తో తలపడనుంది.

**పూర్తి కథనం..** https://raashtra.com/